


సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 8 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## బిఆర్ఎస్‌కు ఓటు వేసిన
# ప్రయోజనం ఉండదు

- అధికారంలో ఉన్న పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి చెందుతుంది
- బిఆర్ఎస్ బిజెపి ఒకటే
- 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ఏమి ప్రయోజనం ఉండదని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధిసాధ్యమనిఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం 7, 16,17, 18 వార్డులలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఎన్నికల ఇంచార్జ్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్, మాడుగుల మాజీ ఎంపీపీ సూదిని రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే అభ్యర్థించారు, గత ప్రభుత్వంలో పేదలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలోని గచ్చు బావి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులకు ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు ప్రజలు దొరకడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. కల్వకుర్తి రూపురేఖలు మారాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి 70 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసినట్లు చెప్పారు.

మిగతా 2లో

## కాంగ్రెస్‌తోనే
# అన్నివర్గాలకు మేలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో:** మహబూబ్‌నగర్ నగరంలోని 39వ డివిజన్ సంజయ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి హజీరా బేగంకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని, ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతోందని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరంగా అమలవుతున్నాయని తెలిపారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు, యువత, మహిళలు అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



మిగతా 2లో

## నాగులపల్లి వెంకటయ్య స్ఫూర్తితో..
# అభివృద్ధి కార్యక్రమాలు చేస్తా..

- సర్పంచ్‌గా అనుభవంతో అభివృద్ధికి పాటుపడతా
- పట్టణ, వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిల సంపూర్ణ సహకారం ఉంటుంది



**కోస్గి సూర్యన్యూస్:** సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్న మాజీ సర్పంచ్ నాగులపల్లి వెంకటయ్య స్ఫూర్తితో అభివృద్ధికి పాటుపడతానని 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నాగులపల్లి నరేందర్ అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో తిరుపతి రెడ్డికి పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని తిరుపతి రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా చేసేందుకు వందలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. కోస్గి మున్సిపాలిటీలో ప్రజలు



కాంగ్రెస్‌ను ఆదరించి16 స్థానాలలో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం నాగులపల్లి నరేందర్ మాట్లాడుతూ గతంలో మా తండ్రి వెంకటయ్య, నా భార్య శ్రీలత సర్పంచుల ుగా కోస్గి ప్రజలకు సేవలు అందించారని అన్నా రు. 8వ వార్డు నుండి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా, పిలిస్తే పలికే నరేంద్రుడిగా మీ సేవలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎనిమిదో వార్డు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి చేతి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## ఓటు వేసి పట్టణ
# అభివృద్ధికి అండగా నిలుద్దాం

- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించండి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరుమున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం పెబ్బేరు మున్సిపాలిటీలోని ఆరోవ వార్డు నుంచి 12వ వార్డు వరకు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ రావు, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి లతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో

మిగతా 2లో

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

### - జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారంగా సమాచార పౌరసంబంధాల శాఖఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. మీడియా యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి చేస్తా.. ఆదరించండి...

### - రెండవ డివిజన్ బిజెపి అభ్యర్థి ఇమ్మడి రాఘవేందర్



**పాలమూరు సూర్య న్యూస్:** డివిజన్ అభివృద్ధి కోసం పనిచేస్తానని, ప్రజలంతా మంచి మనసుతో ఆదరించి గెలిపించాలని రెండవ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థిఇమ్మడి రాఘవేందర్ విజ్ఞప్తిచేశారు. శనివారం ఆయన పార్టీ నాయకులు, యువకులు, అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ కెమెరాలు మంచినీటి వసతి వీధి దీపాలు నూతన సీసీ రోడ్ల నిర్మాణం బీసీ కాలనీలో స్మశాన వాటిక కమ్యూనిటీ హాలు నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని కేంద్ర నిధులతో బీసీ కాలనీ రైల్వే అండర్పాస్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అమూల్యమైన ఓటును కమలం గుర్తుపైవేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఎదిర 5వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలిత భానుచందర్‌కు అపూర్వ స్పందన



**పాలమూరు సూర్యన్యూస్:** కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఎదిర 5వ డివిజన్ అభ్యర్థి లలిత భానుచందర్ ఎన్నికల ప్రచారానికి ప్రజలనుండి అపూర్వస్పందన లభిస్తుంది. శనివారంఆమెకాంగ్రెస్ అభిమానులు, మహిళలు, కుటుంబ సభ్యు లతో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. సేవాగుణం కలిగిన కుటుంబం, అధికా రం లేకున్నా గ్రామానికి చేసినమేలు మర్చిపోమని, చేతిగుర్తుకే ఓటువేసి గెలిపిస్తామని ప్రజలుముందుకు వచ్చిస్వాగతం పలుకుతున్నారు. ఇచ్చినమాట తప్పకుండా, అభివృద్ధికిపాటుపడతామని లలితభానుచందర్ఓటర్లకువిజ్ఞప్తి చేశారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

### - 2వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థి చెరుకు శాంతి భూషణ్



**పాలమూరు సూర్యన్యూస్:** అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి ఒక్కసారి కార్పొరేటర్‌గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి తీరుతానని 2వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి చెరుకు శాంతి భూషణ్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం డివిజన్లో కాలనీలోని గడపగడప తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పరిపాలనలోనే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని,తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే 2వ డివిజన్ లో నెలకొన్న సమస్యలన్నీ పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని తెలిపారు.

## పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్‌ను 2వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిపించండి



**పాలమూరు సూర్యన్యూస్:** నగరంలోని 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింలు యాదవ్‌ను కార్పొరేటర్‌గా గెలిపించాలని ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి పి వసంత, కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి శనివారం శ్రీరామ కాలనీలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని, కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు నిర్మాణం చేపట్టి, అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేసేందుకు, పాటుపడతారని తెలిపారు.

## 22వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రతిభ విస్తృత ప్రచారం




**పాలమూరు సూర్యన్యూస్:** 22వడివిజన్ టిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రతిభ. ఎన్ శనివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజలందరూ అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, సిసి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సదుపాయంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందు ఉంటానని ఓటర్లను అభ్యర్థించారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా 2వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి వెంకటేష్



**దేవరకద్ర సూర్యన్యూస్:** అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా రెండవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి. ఎరుకలు వెంకటేష్. ఓటువేసి గెలిపించాలంటూ ప్రజలను కోరారు. అనంతరం వార్డులోని ప్రతి ఇల్లు తిరుగుతూ. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ వారు అన్నారు.వారి వెంట వారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 29 వ వార్డు అభివృద్ధికి అండగా ఉంటాం: కౌన్సిలర్ అభ్యర్థి నూనె శ్రీధర్



**గద్వాల్ సూర్య న్యూస్:** గద్వాల్ మున్సిపాలిటీ 29వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తు వార్డులో గల సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్ గా హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని 29వ వార్డు అభ్యర్థి నూనె శ్రీధర్ ఓటర్లను కోరారు. వార్డులో ఉన్న సమస్యలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు పెన్షన్లు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వార్డు ప్రజలకు అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఇంటింటి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేస్తే వార్డు సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వార్డ్ ఓటర్లకు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో రఘు కుమార్ శెట్టి మాజీ సింగల్ విండో డైరెక్టర్ వార్డ్ ఇంచార్జి, కృష్ణారెడ్డి, నరేష్ గీతారెడ్డి, కే. రాములు, రెహమాన్, రాకేష్, రమేష్, పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొని ప్రచారం చేశారు.

## బిఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రయోజనం ఉండదు

(మొదటి పేజీ తరువాయి)



నియోజకవర్గంలో దాదాపు 1100 కోట్లు నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారం లేని పార్టీలకు ఓటు వేసిన ఏమి ప్రయోజనం ఉండదని దీనిని ఓటర్లు గుర్తించి చెయ్యి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వర్కాల భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోరటి శ్రీనివాస్, అభ్యర్థులు నజియా సుల్తానా, లలిత, శాన్ వాజ్ ఖాన్, సామ బంగారయ్య, రేష్మ బేగం, చెన్నకేశవులు, రామరాజు, కుమార్, ఆయా వార్డుల ప్రజలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)



పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, తమ అమూల్యమైన ఓటు వేసి అఖండమైన మెజారిటీతో హజీరా బేగంను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, పోల శ్రీనివాసులు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా నిలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, అభివృద్ధి కోసం పెద్దమొత్తంలో నిధులు తీసుకువస్తానన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీకి అత్యధిక నిధులు తీసుకు వచ్చి సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.గత ప్రభుత్వం పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయ లేదన్నారు. పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసి,అవినీతి అక్రమాలకు పాల్పడే ప్రజా ప్రభుత్వంలోనే అహంకారుల మాటలు నమ్మకండని,రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని,మహిళల పేరునే ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే మున్సిపల్‌శాఖఉందని, మునిసిపాలిటీలఅబివృద్ధికిప్రత్యేకనిధులు మంజూరు చేస్తానన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాలన అస్తవ్యస్థంగా మారిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తనను పెబ్బేరు పట్టణంలో అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాంచంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్, సాయిచరణ్ రెడ్డి,మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి,యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు,రాజశేఖర్ రెడ్డి,పట్టణ మాజీ కౌన్సిలర్లు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 10న చెస్ పోటీలకు ఎంపికలు

**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేసౌత్ జోన్ మరియు ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో భాగంగా చెస్ పోటీలకు స్త్రీల ఎంపికలను ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు పియు పిడిడా వైశ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు పాలమూరు యూనివర్సిటీ లోనే అనుబంధ కళాశాలలోని విద్యార్థులు అయిఉండి వారి యొక్క కళాశాల బోనాఫైడ్ పై ప్రిన్సిపాల్ సంతకంతో పాటు వారి యొక్క వయసు 17 నుంచి 25 సంవత్సరాల మధ్యఉండాలని ఇందులో ఎంపికైన క్రీడాకారులు గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ విశాఖ పట్నం ఆంధ్రా ప్రదేశ్ లో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఈ ఎంపిక లు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు హాజరవుతున్నట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు తెలిపారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలోనే క్రీడారంగానికి పెద్దపీట

### - సీఎం కప్ క్రీడల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట సూర్యన్యూస్:** పట్టణం లో స్థానిక గురుకుల పాఠశాల బాలుర పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో





అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ అప్ప శివ అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ రెండో వార్డ్ ఇంచార్జ్ మంత్రాల లాలూయాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు, క్రీడాభిమానులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలలో 1,57,000/- విలువ గల వస్త్రాలు, 2.89 లక్షల నగదు పట్టివేత

### - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణ పరిధిలోని ఎర్రమన్ను గుట్ట



చెక్‌పోస్ట్ వద్ద టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గుర్మిట్కల్ నుండి నారాయణపేట వైపు వస్తున వాహనంలో రూ. 1,57,420/- విలువ గల దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుస్తులు 1)మహమ్మద్ తాకి ం/శీ అసదుల్లా, 2)వీణ నవాజ్, (గుర్మిట్కల్‌కు చెందిన వారు) తరలిస్తుండగా పట్టుకొని, మున్సిపల్ ఎన్నికల నిబంధనల మేరకు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా, చెక్‌పోస్ట్ తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా నగదు తరలిస్తున్న ఇద్దరి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. వారి వివరాలు. 1)మల్లికార్జున, బలిచక్రం, గుర్మిట్కల్ -- రూ. 1,80,000/- 2)వీణ జాఫర్ ం/శీ అబ్దుల్ అబిజ్ -- రూ. 1,09,300/- మొత్తం రూ. 2,89,300/- నగదును సీజ్ చేసి, ఎన్నికల నియమావళి ప్రకారం గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమతులు లేకుండా నగదు లేదా వస్తువులు తరలించరాదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సీఎం కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి

### - విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన ధరూర్ గ్రామ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్







**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన సీఎంకప్ - 2025-26 (2వ ఎడిషన్) నియోజకవర్గ స్థాయి క్రీడలను జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఆరోగ్యవంతుడే నిజమైన ధనవంతుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేటి ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించగా, మండల తహశీల్దార్ నరేందర్ ఎంపీడీవో కృష్ణమోహన్ డి వై ఎస్ ఓ .ఎం. కృష్ణయ్య ఎస్జిటి కార్యదర్శి డాక్టర్.తోట శ్రీనివాసులు, మరియు నియోజవర్గ స్థాయి సీఎంకప్ టోర్నమెంట్ కన్వీనర్ వి.శ్రీనివాసులు పిడి. ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి ప్రోత్సాహకరమైన ప్రసంగాలు చేశారు. విజేతల పూర్తి వివరాలు: వాలీబాల్ - బాలికలు: ప్రథమ స్థానం - మల్దకల్, ద్వితీయ స్థానం - కేటి .దొడ్డి, వాలీబాల్ - బాలురు: ప్రథమ స్థానం - కేటి . దొడ్డి, ద్వితీయ స్థానం- మల్దకల్, కబడ్డీ - పురుషులు: ప్రథమస్థానం - ధరూర్, ద్వితీయస్థానం - గద్వాల, కబడ్డీ - మహిళలు: ప్రథమ స్థానం - గట్టు ద్వితీయ స్థానం - గద్వాల, ఖో-ఖో - బాలురు: ప్రథమ స్థానం - గట్టు ద్వితీయ స్థానం - గద్వాల, ఖో-ఖో - బాలికలు: ప్రథమ స్థానం - మల్దకల్, ద్వితీయ స్థానం - ధరూర్, ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ధరూర్ గ్రామ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ హాజరై విజేతలందరికీ ఈదన్న ఉపసర్పంచ్ విజేతలకు బహుమతులు, మెమెంటోస్, మెడల్స్ అందజేశారు హృదయపూర్వక అభినందనలు భవిష్యత్తు లో కూడా క్రీడలకు ప్రోత్సాహాన్ని అందజేస్తానని ,సర్పంచ్ విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బషీర్, నగేష్ బాబు, బీసన్న,సుహాసిని,అనూష,రజినీకాంత్, మోహన మురళీ, ఉమాకాంత్, వెంకటరములు, ఆనంద్ కుమార్ నిర్మలా, ప్రవీణ, నరేష్, నర్సింహులు, రాజేంద్ర పాల్గొన్నారు. పాల్గొన్న అన్ని జట్లకు శుభాకాంక్షలు. క్రీడల ద్వారా మరింత ఉన్నత స్థాయికి చేరుకొని, జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - 8వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతి నరేందర్



**పాలమూరు సూర్య న్యూస్:** బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని 8వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతీ నరేందర్ అన్నారు. శనివారం 8వ డివిజన్ పరిధిలోని పాలకొండ, తండా, సుబ్రహ్మణ్య కాలనీ, భాగ్యనగర్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని, మురుగు కాలువలు ,డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, సిసి రోడ్లు, వాకింగ్ ట్రాకు, హైమాస్ లైట్లు మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత వేగవంతమైన అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### - 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చానని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్‌గా గెలిపించాలని 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం మహిళలు, అభిమానులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సిసి రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతుల కల్పనకు నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. నగరం అభివృద్ధికి కేంద్రం నిధులు తెచ్చేలా తన వంతు పాత్ర పోషిస్తానన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న 22వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** 22వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం పద్మావతి కాలనీ, ధనలక్ష్మి కాలనీలో, పంచముఖి ఆంజనేయస్వామి కాలనీలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. కమలం గుర్తుకు ఓటేసి కార్పొరేటర్‌గా గెలిపిస్తే సిసి రోడ్లు, మురుగు కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి వసతితో పాటు డివిజన్ సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర నిధులు తెప్పించి అభివృద్ధికి పాటు పడతానని చెప్పారు.

## బిజెపికి ఓటు.. అభివృద్ధికి చోటు..

### -20వ డివిజన్ బిజెపి అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయడం వల్ల అభివృద్ధి చేసుకునే అవకాశం దక్కుతుందని 20వ డివిజన్ అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన పార్టీ శ్రేణులు, యువకులతో కలిసి డివిజన్లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని మాట్లాడుతూ పేద,మధ్యతరగతి తో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేసేందుకు ముందుకు వచ్చానన్నారు. సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ కెమెరాలు, మౌలాలిగుట్ట ప్రజల కోసం రైల్వే అండర్పాస్ ఏర్పాటు చేస్తానని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటూ దోపిడీ లేని పాలన అందిస్తానన్నారు. కమలం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## అవకాశమివ్వండి వార్డు రూపురేఖలే మారుస్తా

### - 17వ వార్డు బీజేపీ అభ్యర్థి గుజ్జారి శ్రీనివాసులు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి వార్డు రూపురేఖలే మారుస్తానని 17వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గుజ్జారి శ్రీనివాసులు ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి గడపగడపకు తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులో ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిస్తే వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందంటూ ప్రజలకు వివరించారు. వార్డు ప్రజలే నా బలం బలగమని దీమా వ్యక్తం చేశారు, ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గుజ్జారి శ్రీనివాసులు ఓటర్లను అభ్యర్థించారు.

## కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాం పర్వతాలు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కసుక రాం పర్వతాలు ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రతిరోజు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న తనను మీ బిడ్డగా ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు, కౌన్సిలర్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో భారీగా నిధులు తీసుకువచ్చి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొంటూ ప్రచారాన్ని హోరెత్తించారు, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తామని కసుక రాం పర్వతాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే వార్డు అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు, వార్డులో ఏ సమస్య వచ్చినా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాంపర్వతాలు ప్రజలకు విన్నవించారు, తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు,ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి కసుక రాం పర్వతాలు ఓటర్లను అభ్యర్థించారు.

## ఘనంగా దండు శ్రీనివాసులు ప్రచారం



**సూర్య న్యూస్/ ఆత్మకూరు:** ఆత్మకూరు మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శనివారం 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దండు శ్రీనివాసులు ఘనంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని తిరుగుతూ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో పోటీల్లో నిలబడినట్లు తెలిపారు. మీ అమూల్యమైన ఓటు చేతు గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి పంపు శ్రీనివాసులు ఈర్లదిన్నె శ్రీనివాసులు, మనివర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, వెంకట్ రెడ్డి, బాల మన్యం, పాపారాయుడు, దండు చిన్న, హమాలి రవి, పి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐజ అభివృద్ధి కోసం కారు గుర్తుకే ఓటు వేయండి

### - మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్





**ఐజ సూర్యన్యూస్:** మున్సిపల్ఎన్నికలప్రచారంలో భాగంగా ఐజ మున్సిపాలిటీ బీఆర్ఎస్ (టీఆర్ఎస్) చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ శనివారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని ప్రధాన వ్యాపార సముదాయాలను సందర్శించిన ఆయన, వ్యాపారస్తులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం సురేష్ మాట్లాడుతూ, పట్టణ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా ఉన్న వ్యాపారస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వ్యాపార నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని, ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకునేలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి, వ్యాపార రంగం బలోపేతం కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గత కొన్నేళ్లుగా జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి పథంలో ఐజ మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కారు గుర్తుపై ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విన్నవించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఈ ఎన్నికల ప్రచారం పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. సీఎం సురేష్ పర్యటనకు వ్యాపారస్తుల నుండి మరియు స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఐజ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం అందరూ ఏకతాటిపైకి వచ్చి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చాయి.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### - ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ 10 వార్డులను కైవసం చేసుకోబోతుంది



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఆత్మకూరు మునిసిపాలిటీలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, మునిసిపాలిటీ ఎన్నికల్లో 10 వార్డులను 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మంత్రిగారికి బహుమతిగా ఇవ్వాలని ఎన్నికల ఇన్చార్జ్ జంగా రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ పరమేష్ , పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు అన్నారు.మున్సిపాలిటీ ప్రస్తుత ఎన్నికల ఇన్చార్జి చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ శనివారం స్థానిక మునిసిపాలిటీలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. గతంలో పరిపాలించిన పాలకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఈ విషయం ఆత్మకూరులోని ప్రతి ఒక్కరికి తెలుసు అని వాళ్లకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని ఇదే విషయాన్ని గుర్తుచేయాలని పేర్కొన్నారు. మంత్రివర్యులు గౌరవనీయులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఆత్మకూరు కు ఇదివరకే రూపాయలు 400 కోట్ల రూపాయలు నిధులు వచ్చాయని ,ఆ నిధులతో కనిగిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ,అలాగే జూరాల గ్రామం వద్ద కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఆత్మకూరుకు మహర్దశ చేకూరనుందని వివరించారు. త్వరలోనే నాలుగు లైన్ల జాతీయ రహదారి కూడా రాబోతుంది అని ఆత్మకూరులోని శ్రీ పరమేశ్వర స్వామి చెరువు కట్ట సుందరీ కరణ వెడల్పు కార్యక్రమాలు కూడా ప్రారంభమయ్యాయని ,ఆత్మకూరు పట్టణంలోని అన్ని వార్డుల్లో రూపాయలు 15 కోట్ల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి అని గుర్తు చేశారు. ఈ విషయాలన్నిటిని ఇంటింటికి వెళ్లి వివరించి ఓటర్ల ఆశీర్వాదం తీసుకొని పది వార్డులో అభ్యర్థులను ఘన మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డుల అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేస్తాం

### - గత పాలకులు ఆస్తులు కూడా పెట్టుకున్నారు అభివృద్ధి చేయలేదు



**ఆత్మకూరు, సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి నాయకులు తెలిపారు శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపాలిటీ ఇంచార్జ్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు లేవని అప్పులు తీసుకురావడం లేదా బ్యాంకులో చుట్టూ తిరగడము కేంద్ర కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులకు 6డిఎల్ చెల్లించవలసి ఉన్న, కేవలం ఒక్క డీఎల్ మాత్రమే చెల్లించారని అన్నారు. ఇదివరకు పది సంవత్సరాల నుండి పీఆర్సి కమిటీ వేయలేదు, అదేవిధంగా పదవి విరమణ పొందిన వారికి నిధులు లేక వారికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు గురవు తున్నట్టు పేర్కొన్నారు. బిజెపి గతంలో అభివృద్ధిలో భాగంగా అమృత్ జల్ పథకం కింద మున్సిపాలిటీ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మాకు అవకాశం ఇవ్వండి కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు .కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది కావున బిజెపి గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ఆ ఓటు మురిగి పోతుందని తెలిపారు. ఎందుకంటే కేంద్రంలో ప్రభుత్వం లేరు ,ఇటు రాష్ట్రంలో ప్రభుత్వంలో లేరు కనుక ఆ ఓటు వృధా అవుతుందని, అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో పాలించిన ఐదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆస్తులు కూడా పెట్టు కున్నారే తప్ప అభివృద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తుందని అన్నారు. మున్సిపాలిటీలో చాలా ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కారం చేసేందుకు బిజెపికి ఓటు వేయాలని కోరారు. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేస్తామని అన్నారు. గతంలో మునిసిపాలిటీ నందు నాలుగు కౌన్సిలర్ పదవులు గెలుచుకోవడం జరిగిందని ప్రస్తుతం మరిన్ని గెలుచు కుంటామని అన్నారు. పార్లమెంటు సభ్యురాలు ఒక 1550 ఓట్ల మెజార్టీతో పట్టణ ప్రజలు మెజార్టీ ఇచ్చారని, అదేవిధంగా ప్రస్తుతంబిజెపి అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ ఆగడాలు చూస్తుంటే చాలా వింత అనిపిస్తుందని అన్నారు. మక్తల్ నియోజకవర్గం నిధులు మీరు ఎమ్మెల్యే మంత్రి అయినప్పటి నుంచి ఎన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేసి నారో చెప్పాలని ప్రశ్నించారు? వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాల సందర్భంగా అరుణమ్మ ప్రారంభించే పథకాలకు మీరు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు. ఎంపీకి కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా శిలాఫలకాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ విషయంలో పునర్విభజన ప్రక్రియ కొనసాగడం లేదు అని అంటున్నారు, కానీ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పడ్డాయని చెన్నూరు, ఏటూరు నాగారం, చండూరు మరియు రామాలయ పేట రెవెన్యూ డివిజన్లో ఎలా అయినవి ప్రశ్నించారు. ఆత్మకూరు పట్టణంలో కోటి యాభై లక్షల రూపాయలతో డివైడర్లు ఏర్పాటు చేసి ఆధుని కరించినట్లు అవి కేంద్ర ప్రభుత్వ నిధులు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని అన్నారు. బిజెపి పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సూర్య అశ్విని కుమార్ అశోక్ భూపాల్ బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### - 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భానునాయక్



**కోస్గి సూర్య న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి వార్డు అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాను నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో, తిరుపతి రెడ్డి ఆశీస్సులతో నాలుగవ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. వాడుల నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించే విధంగా దోహదం చేస్తానని అన్నారు. ఇదివరకే మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో మరో మారు సంపల్లి 4వ వార్డు నుండి ఎన్నికల బరిలో నిలిచానని ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి వార్డు అభివృద్ధిలో భాగం కావాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న అరుణ దామోదర్



**ఆత్మకూరు, సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీలో ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా అరుణ దామోదర్ శనివారం ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి చేరి కుటుంబ సభ్యులను మీ అమూల్యమైన ఓటు రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బలపరిచిన అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఆమె తెలిపారు మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట నరసింహారావు, ఎస్టిడి శ్రీనివాసులు, అయూబ్, వాసిం ఆర్మీ శివ ,యాదగిరి శెట్టి, బాలగౌడు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా నాగమణి ఎన్నికల ప్రచారం




**ఆత్మకూరు, సూర్యన్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏడవ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగమణి శనివారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో తిరుగుతూ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో పోటీలో నిలబడినట్లు తెలిపారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు ,మహేష్, సతీష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ వాలీబాల్ జిల్లా స్థాయి టోర్నమెంట్కు ఎంపికైన చరణ్ తేజ



**పదర. సూర్య న్యూస్ :** అచ్చంపేట డివిజన్లో జరిగిన డివిజన్ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచిన అచ్చంపేట గురుకుల పాఠశాల విద్యార్థి చెట్టు కింది చరణ్ తేజ జిల్లా స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. చరణ్‌తో పాటు ఎడ్ల వరప్రసాద్. తేజ.రాథోడ్. తదితరులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. చరణ్ తేజ జిల్లాస్థాయికి ఎంపిక అవడంపై తల్లిదండ్రులు మల్లయ్య. యశోద. మాధవాని పల్లి ప్రజా ప్రతినిధులు. అధికారులు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జోరుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

### - 9వ డివిజన్‌లో ఇంటింట ప్రచారం





**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శనివారం 9వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బోగే మల్లేశ్వరి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఆమెవెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సహంగా పాల్గొని ఇంటింట ప్రచారం చేపట్టారు. కార్పోరేషన్ ఎన్నికల్లో ఈ డివిజన్ నుండి తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతానని ప్రజలకు వాగ్దానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయి అని మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తేనే అనుకున్న అభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం క్రిష్టియన్‌పల్లి, అయోధ్యనగర్, ఆదర్శ కాలని వార్డులలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను కార్పోరేటర్‌గా గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. డివిజన్ పరిధిలో సమస్యలు పరిష్కరిస్తానని, ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, విధి దీపాల ఏర్పాటు, సామాజిక పెన్షన్ల మంజీరిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. అదేవిధంగా గతంలో ఆదర్శకాల నిలో ఇల్లు కూల్చివేయబడ్డ బాధితుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

# రాజకీయాలకు కొత్తయైన ప్రచారంలో ముందంజ

### - 16వ డివిజన్‌లో గిరిజన మహిళ ఉత్సాహం
### - అందరికి అందుబాటులో ఉంటా
### - బిజెపి అభ్యర్థి వడ్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్



**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** తెలంగాణ చౌరస్తాలో చిరు వ్యాపారం నిర్వహిస్తున్న గిరిజన మహిళ బిజెపి 16వ డివిజన్ అభ్యర్థి వడ్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్ రాజకీయాలకు కొత్తయైనప్పటికిని ఎన్నికలప్రచారంలో ముందంజలో ఉన్నారు. ప్రచారం ఆమె ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుండంతో ప్రచారం జోరుగా సాగుతుంది. అందరికి అందుబాటులో సేవలందిస్తానని హామీ ఇచ్చారు.



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బోయపల్లి, ముమత్కాన్‌పల్లి ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. వార్డులో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. సిసి రోడ్ల నిర్మాణం, విధి దీపాల ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సామాజిక పెన్షన్ల మంజూరిపై చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు. స్థానిక యంపి డికె అరుణ సహకారంతో డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

# యువ నాయకుడు గుండా సంతోష్‌ను గెలిపించండి

### - బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** 21 డివిజన్ అభివృద్ధి కొరకు ముందుకొచ్చిన యువ నాయకుడు గుండా సంతోష్ ను కార్పోరేటర్ గా గెలిపించాలని బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం 21వ డివిజన్ పరిధిలో గుండా సంతోష్ గెలుపును కాంక్షిస్తూ ఆమె ప్రచారం నిర్వహించారు. డివిజన్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు బిజెపి కృషి చేస్తుందన్నారు. బిజెపి గెలుపుతోనే డివిజన్ ను శరవేగంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో 21వ డివిజన్ అభ్యర్థి గుండా సంతోష్ తోపాటు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో జోరుగా బీజేపీ ప్రచారం



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ 18వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బోయ రేణుక మధు గెలుపును కాంక్షిస్తూ శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కొలను శంకర్ రెడ్డి, బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, కానీ రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆనిధులను సద్వినియోగం చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. మున్సిపల్ నిధులలో సింహభాగం కేంద్రానిదేనని, రాష్ట్ర ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని వారు ఆరోపించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని, అభివృద్ధి శూన్యమని, కేవలం అవినీతి పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. వార్డు సమగ్ర అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థుల గెలుపు అవసరమని, అందుకోసం బోయ రేణుకను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, వడ్డేపల్లి మండల మాజీ అధ్యక్షులు నర్సింహా, నాయకులు అశోక్, బోయ వెంకటేష్ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. అభ్యర్థికి మద్దతుగా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో తెలంగాణ ఆర్గాన్ బాడీ డొనేషన్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ జల్లి ఉదయ్ కుమార్ అమ్మమ్మ బాలమ్మ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం చేతుల మీదుగా రోగులకు పండ్లను అందజేశారు. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మా అమ్మమ్మ అంతిమ కోరిక ప్రకారం మరణించిన పిదప ప్రభుత్వ సూపరిండెంట్ డాక్టర్ శివరాం సలహా మేరకు వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల పరిశోధన కోసం తన శరీరం బోధనోపకారంగా ఉపయోగపడాలని ఎస్వీఎస్ వైద్య కళాశాలకు టోటల్ బాడీ డొనేషన్ చెయడం జరిగిందన్నారు. సూపరిండెంట్ శివరాం మాట్లాడుతూ మరణించిన పిదప శరీరం మట్టిలో కలవడం లేదా కలిస్తే బుడిద అవ్వడం తప్ప ఎలాంటి ఉపయోగం ఉండదని అపోహలు వైదొలగాలని నూతన వైద్యవిద్య అభ్యసించే విద్యార్థుల పరిశోధనకు నలుగురికి ఒక బాడీ అవసరం ఉందని తెలిపారు. అల్ ఇండియా ఆర్గాన్ బాడీ డొనేషన్ అసోసియేషన్ ఛైర్పర్సన్ సీతామహాలక్ష్మి,సూపరిండెంట్ శివరాం ఉదయ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సబ్ జైలు సందర్శించిన లీగల్ సర్వీసెస్ అథారిటీ



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి సబ్ జైలును శనివారం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం. మధుసూదన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి, పవన శేష సాయి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఖైదీలతో మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారికి మా సంస్థ తరపున ప్రభుత్వ న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వంటగదిని పరిశీలించారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని జైల్ సూపరింటెండెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, సంస్థ ఉద్యోగులు రాజు, కీర్తి తదితరులు ఉన్నారు.

## శివాలయ అభివృద్ధికి విరాళం అందజేసిన రాఘవేందర్.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి కాలరాఘవేంద్ర కాలశివ కుటుంబ సభ్యులు రూ 2016 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గుడి చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉంటాయని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆది బసవేశ్వర శివ స్వాములు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**లింగాల, సూర్యన్యూస్:** మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల గారు సురక్ష ప్రజా వైద్యశాల అచ్చంపేట ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు సర్పంచ్ విజయ కృష్ణ తెలిపారు. సర్పంచ్ విజయకృష్ణ అధ్యక్షతన మూడవ సీతారాంచే నిర్వహించబడ్డ ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చైతన్య బృందం 210 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిరంజన్, నాయకులు శ్యాంసుందర్ రావు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు: మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్



**మద్దూరు సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా ద్విచక్ర వాహనంపై అక్రమంగా నగదు తరలిస్తున్న చిన్న పసులబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.1,30,000/- నగదును స్వాధీనం చేసుకుని, ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి సంబంధిత గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా వాహనాల తనిఖీల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 21 వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ.11,500/- జరిమానా విధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమానాస్పదంగా నగదు, వస్తువులు తరలించరాదని హెచ్చరించారు. అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ స్పష్టం చేశారు.

# చదరంగంలో పెద్దమారు గ్రామ విద్యార్థి ప్రతిభ

### - సీఎం కప్ చదరంగం నియోజకవర్గస్థాయి పోటీల్లో వరుణ్ తేజ్‌కు ద్వితీయ స్థానం



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఈరోజు కొల్లాపూర్ మినీ స్టేడియంలో నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగాపాల్గొన్నారు.ఇందులో భాగంగా నిర్వహించిన చదరంగం (చెస్) విభాగంలో జెడ్పిహెచ్ఎస్ పెద్ద మారూర్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అనుకలి వరుణ్ తేజ్ అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ బహుమతి సాధించాడు. తీవ్రపోటీ మధ్యసమయపాలన, మేధస్సు, సహనంతో ఆటను కొనసాగించిన వరుణ్ తేజ్ ,తనప్రతిభనునిరూపించుకున్నాడు. చివరి రౌండ్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో అతని విజయం అందరినీ ఆకట్టుకుంది. ఈ గెలుపు పాఠశాల విద్యార్థులకు క్రీడలపై మరింత ఆసక్తిని పెంచింది.ఈ విజయం పాఠశాలకే కాకుండా పెద్ద మారూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పలువురు, పేర్కొన్నారు .వరుణ్ తేజ్ సాధించిన విజయం పట్లపాఠశాలప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు, పీఈటీ యాదయ్య, పాఠశాల బృందం హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థికిహృదయపూర్వకంగా, అభినందించారు. భవిష్యత్తులోరాష్ట్రజాతీయస్థాయిలో కూడాఇలాంటివిజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అధిక యూరియాతో నేల విషమవుతోంది రైతులు ఇప్పుడే జాగ్రత్త పడాలి : ఏవో శిరీష

### - సేంద్రియ ఎరువుల వినియోగం పెరగాలి.జాగ్రత్త పడకపోతే రైతుకే నష్టం
### - నేల ఆరోగ్యంపై హెచ్చరించిన ఏవో శిరీష



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** జిల్లాలో గతయాసంగి కాలంతో పోలిస్తే యూరియా అమ్మకాలు 53 శాతం పెరగడం అత్యంత ఆందోళనకరమైన విషయం అని వ్యవసాయ విస్తరణాధికారి ఏవో శిరీష తెలిపారు. ఈ స్థాయిలో యూరియా వినియోగం కొనసాగితే నేల యొక్క సహజ సారత పూర్తిగా నశించే ప్రమాదం ఉందని, తద్వారా పండే ఆహార పదార్థాలు కూడా విషతుల్యంగా మారే అవకాశం ఉందని ఆమె తెలిపారు. శనివారం మండల కేంద్రంలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఏవో శిరీష మాట్లాడారు. రైతులు తక్షణ లాభాల కోసం అధికంగా రసాయన ఎరువులు వినియోగిస్తున్నారని, దీని వల్ల దీర్ఘకాలంలో నేల నాణ్యత పడిపోవడంతో పాటు పంట దిగుబడులు తగ్గిపోతాయని వివరించారు. నేలఆరోగ్యం కాపాడితేనే రైతు భవిష్యత్తు భద్రమవుతుంది అని ఆమె అన్నారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ఈరోజు నుంచి మండల పరిధిలోని రైతులకు మాత్రమే యూరియా అమ్మకాలు చేపడుతున్నట్లు ఏవో శిరీష వెల్లడించారు. రైతుల భూమి వివరాలు, పంట నమోదు ఆధారంగా అర్హతను పరిశీలించిన తరువాతే యూరియా సరఫరా చేస్తామని తెలిపారు.పంటల వారీగా యూరియా వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు గరిష్ఠంగా 4 బస్తాలు, ఇతర పంటలకు ఎకరాకు 2 బస్తాలు మాత్రమే వినియోగించాలని సూచించారు. దీనికి మించి యూరియా వాడటం వల్ల ప్రయోజనం ఉండదని, పైగా పంటలకు, నేలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు మట్టి పరీక్షలు చేయించుకుని, నేలలో ఉన్న పోషక విలువలను బట్టి మాత్రమే ఎరువులు వాడాలని ఆమె సూచించారు.యూరియాపై మాత్రమే ఆధారపడకుండా, సేంద్రియ ఎరువులు, పచ్చి ఎరువులు, జీవామృతం వంటి ప్రత్యామ్నాయాలను వినియోగించాలన్నారు. పంట మార్పిడి విధానం పాటిస్తే నేల సారత పెరుగుతుందని తెలిపారు.అవసరానికి మించి యూరియా వాడటం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, దీని ప్రభావం తాగునీరు, ప్రజల ఆరోగ్యంపై పడుతోందని ఏవో శిరీష వివరించారు. ఇది కేవలం రైతుల సమస్య కాదు సమాజమంతటికీ సంబంధించిన సమస్య అని ఆమె పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు సహకరించి, శాస్త్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని, అప్పుడే తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించవచ్చని ఏవో శిరీష పిలుపునిచ్చారు.

## జేపల్లి గ్రామ పంచాయతీ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### - 10 లక్షలతో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన
### - జేపల్లి సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్



**చారకొండ, సూర్య న్యూస్:** జేపల్లి గ్రామపంచాయతీ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ అన్నారు. మండల పరిధిలోని జేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దొడ్లపల్లిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్, ఉప సర్పంచ్ వంకేశ్వరం మధు, వార్డు సభ్యులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు. ఎన్నికల్లో చెప్పినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందని అన్నారు.విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహ అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ అన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ దివ్య, కార్యదర్శి మల్లేష్, వార్డు సభ్యులు నరేష్, భావ, భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ మాధవ రెడ్డి, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

### - డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్

**పదర. సూర్య న్యూస్ :** అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో ఈనెల 9న నాగర్ కర్నూల్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్. విశ్రాంత అప్తాలమిక్ అధికారి సిహెచ్ గణేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు ప్రత్యేక పరీక్షలు. సాధారణ పరీక్షలు నిర్వహించి అందులో అవసరమైన వారికి క్యాటరాక్ట్ పొర ఉన్నవారికి ఏ సుగొండ మహబూబ్నగర్లో లయన్స్ క్లబ్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్నగర్ కు పంపించి అనంతరం అచ్చంపేటలో వదిలిపెట్టడం జరుగుతుందని వారు తెలిపారు. అవసరమైన రోగులు ముందుగా బిపి . షుగర్ పరీక్షలు చేయించుకుని రిపోర్టును వెంట తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆధార్ కార్డు. రేషన్ కార్డు. ఓటర్ కార్డు. ఏదైనా ఒకటి జిరాక్స్ కాపీని ఫోన్ నెంబర్ను తీసుకురావాలని డిప్యూటీఎంహెచ్ఓ డాక్టర్ తార సింగ్. విశ్రాంత అప్తాలమిక్ అధికారి సిహెచ్ గణేష్ కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలి ఇన్ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసులు



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరంఉందని ఇన్ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు, మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని ఎంపీడీవో మాట్లాడారు, గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి గ్రామం నుంచి ఉపాధి పథకం పనులు చేపట్టుటకు కనీసంగా 50 మంది కూలీలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అవగాహన చేశారు, నర్సరీల పనులు చర్చించారు, హౌసింగ్ ఏఈ హుస్సేన్, ఎంపీఓ వెంకటయ్య, ఏపీవో మల్లేష్, కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రబృందం



**మదనపురం సూర్య న్యూస్:** మదనపురం మండలం కొన్నూరు గగ్రామానికి చెందిన గెంటిల వెంకటన్న భార్య గెంటిల భాగ్యమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు మానవత దృక్పథం తో స్పందించి వెంటనే ముందుకు వచ్చి తమవంతు సహాయంగారూపాయలు 28,000ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టం లో ఉన్న వారికి అండగా నిలబడడం మన బాధ్యత స్నేహం అంటే మాటల్లో కాదు అవసర సమయంలో చేతులు కలపడమే అని వారన్నారు. అందించిన సహాయం కుటుంబ సభ్యులకు అవసరాలకు ఉపయోగపడుతుందని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన కొన్నూరు గ్రామంలో స్నేహ బంధాల విలువలను మానవత్వాన్ని చాటిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గోపాల్, చిన్న రాములు, మహిమూద్ , జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరుణకు కృతజ్ఞతలు తెలిపిన అజ్జకొల్లు గ్రామస్థులు

**మదనపురం సూర్యన్యూస్:** మదనపురం మండలం అజ్జకొల్లు గ్రామస్థులకు లోవోల్టేజ్ సమస్య తీర్చిన పాలమూరు ఎంపీ డికె అరుణమ్మ కృషితో అజ్జకొల్లుగ్రామానికి కరెంటు విషయంలోలో వోల్టేజీ సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు గ్రామ ప్రజలందరి తరఫున సంతోషపడుతూ ఎంపీకి



కృతజ్ఞతలు తెలుపుతున్నాము మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అన్నారు. అదేవిధంగా కరెంటు డిపార్ట్మెంట్ అధికారులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఇబ్బంది ఉన్న దగ్గర కొత్త స్తంభాలు కావాలని అదేవిధంగా రెండు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫారం లు కావాలని గతంలో విన్నపం మేరకు వనపర్తి జిల్లా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ రాజ కి, ఎంపీ అరుణ లెటర్ ఇస్తూ పర్సనల్ గా ఫోన్లో రిక్వెస్ట్ చేసినారు, అందుకు అజ్జకొల్లు గ్రామస్థులు ఎంపీ అరుణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 9వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం.




**అచ్చంపేట సూర్య న్యూస్ :** ఈనెల తొమ్మిదవ తేదీన అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్ శనివారం ఒక పట్టణంలో తెలిపారు ఉదయం తొమ్మిది గంటల నుండి 11:30 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అందత్వ నివారణ సంస్థ మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, నియోజకవర్గంలో కంటి సమస్యలు ఉన్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శివరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ కమిటీ పరీక్షలు నిర్వహించి, అందుబాటులో అవసరమైన వారికి పోర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్నగర్ వినుకొండ లయన్స్ రామిరెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వారా వినుకొండ రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపనున్నట్లు రోగులు ముందుగా బిపి షుగర్ పరీక్షలు చేసుకుని, రిపోర్టు వెంట తెచ్చుకోవాలని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీని, తమ ఫోన్ నెంబర్ను, వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి అదనపు కలెక్టర్ దేవ సహాయం





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం అధికారులకు సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎన్నికల నిర్వహణ కొరకు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కమీషనర్ మహమ్మద్ షేక్ తో కలిసి ఆయన పరిశీలించారు. అదేవిదంగా కల్వకుర్తి పట్టణం లో ఓటు హక్కు ఉండి, వేరే ప్రాంతాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు తమ ఓటు హక్కును ఈనెల 8న ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు పురపాలక సంఘం కార్యాలయంలో ఉపయోగించుకోవచ్చని ఉద్యోగులకు ఆయన సూచించారు, పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేవారు ఎన్నికల ఉత్తర్వులు కాపీ, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు వంటివి తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ దేవ సహాయం తెలిపారు. ఓటర్ స్లిప్పులను బూతు లెవెల్ అధికారులు, వార్డు అధికారులతో ఇంటింటికి పంపిణీ చేయాలని ఆయన సూచించారు, అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో వెంకట్రాములు, తహసిల్దార్ ఇబ్రహీం, పంచాయతీరాజ్ డిఇ బసవలింగం, ఏఈ షబ్బీర్ అహ్మద్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీశైలంకి పాదయాత్రతో బయలుదేరిన శివ స్వాములు



**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న శివ స్వాములు శనివారం శ్రీశైలం కి పాదయాత్రతో బయలుదేరారు. అంతకుముందు శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోయిలకొండ నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రగా స్వాములు కుమ్మరి ఆనంద్, మణికొండ వీరేష్, తోకల రవి ,తోకలి శ్రీను, సురమోని రాజు, బి యాదగిరి,కొత్తూరు అంజి ,వడ్డేశివ, కుమ్మరి హనుమంతు ,మంగలి రాజు, శ్రీను, అజయ్, చెన్నయ్య, వేముల పవన్ గౌడ్, మోహన్ చారిబయలుదేరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, లక్కీ గౌడ్ మెకానిక్ రవి,దాసరి వెంకటేష్ కుమ్మరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** మండలం పరిధిలోని ఎల్లంబండతండా, మద్దెలబడ తండా, మద్దెల బండ తండా లను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనను విద్యార్థుల విద్య ప్రగతిని , విద్యార్థుల నోటు పుస్తకములు పాఠశాలల రికార్డులు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడము జరిగింది. ఎంఈఓ జి సురేష్ మాట్లాడుతూ... మధ్యాహ్న భోజనము తప్పని సరిగా మెనూ ప్రకారమే విద్యార్థుల కు అందించాలని ఝా+ గ్యాస్ ను ప్రతి పాఠశాలలో ఈ0అటు చేసుకోవాలని. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ప్రతి వంట ఏజెన్సీ వారు తల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించడం జరిగినది. అనంతరం ప్రాథమిక పాఠశాల మద్దెలబండ లో ఒకటవ తరగతి చదువుకున్న విష్ణు అనే అబ్బాయి ఇంగ్లీష్ పాఠాన్ని చక్కగా తప్పులు లేకుండా సులభముగా చదువుకున్న విషయమును గమనించి ఆ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

## ఆలయ నిర్మాణానికి రూ.45వేలు విరాళం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పోమాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి,గ్రామ హనుమాన్ దేవాలయ కమిటీ,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు రూ.40వేలు,గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సదాశివుడు రూ.5వేలను విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత నరేష్, మాజీ సర్పంచులు జయసింహ రెడ్డి, రామచంద్రయ్య, గ్రామ పెద్దలు సుదర్శన్ చారి, నాగేష్ చారి, పెద్ద బుచ్చయ్య, మదన్మోహన్ గౌడ్, జగన్మోహన్ గౌడ్, కుక్కింద రాములు, యాదయ్య, శ్రీశైలం, హరగణపతి, పప్పు రఘునందన్ రెడ్డి, సంజీవరెడ్డి, చిన్న బుచ్చయ్య, విష్ణు చారి, నరసింహులు గౌడ్, శ్రీనివాస్ చారి, మల్లేష్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లాజాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి భూ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జెయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శనివారం మండలంలో ఉన్న ఖాజీపూర్ గ్రామపంచాయతీ లో గ్రామ సభ ఏర్పాటు చేసి భూభారతి భూ సర్వే పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, భూ సర్వే ద్వారా రైతు భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేస్తారని తెలిపారు. భూభారతి భూ సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జెయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజా గణేష్, జిల్లా సర్వే అధికారి అశోక్, సర్పంచ్ శేఖర్ ,మండల రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి ఘన నివాళులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలో సుదీర్ఘంగా విధులు నిర్వహించిన ప్రభుత్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కే.కృష్ణయ్య అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది. ఆయన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హజార్ అలీ,ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ చిన్నయ్య,శేఖర్ రెడ్డి, జహీర్, బురాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి
### అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి



**లింగాల, సూర్య న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల సంఖ్య పెంచాలని అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి అన్నారు శనివారం లింగాల మండల పరిధిలోని జీలుగుపల్లి, లింగాల గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో ఉపాధి పనులు చేసేవారిని గుర్తించి జాబ్ కార్డులు నమోదు చేయించాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అందరికీ పనులు కల్పించడం తో పాటు వారు చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బులను సకాలంలో అందించాలన్నారు. అనంతరం లింగాల లో పోల మంగమ్మ నిర్మించిన కోళ్ల ఫామ్ ను సందర్శించారు. వారి వెంట ఏపీవో ఇమామ్ అలీ, టిఏ లు పార్వతీ, శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి





**మిడ్జిల్ సూర్య న్యూస్:** మండలంలోని దోనూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లయ్య తల్లి దశదిన కార్యక్రమానికి మాజీ మంత్రి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. మరియు మండలంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను, ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కు ఎద్దుల బండి తో పాదయాత్ర బయలు దేరిన శివ స్వాములు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం నుండి శివమాల ధరించిన శివ స్వాములు భక్తి శ్రద్ధలతో నియమనిస్తలతో మాల ధారణ ధరించి ప్రతినిత్యం శివారాధన చేసి 30 ఒక్కరోజు అయిన తర్వాత శ్రీశైలం పాదయాత్ర ఇరుముడితో బయలుదేరారు. శంభో శంకర హర హర మహాదేవ అని శివనామ స్మరణతో తాడెద్దులతో శివపార్వతుల ప్రతిమను ఎద్దుల బండిపై ఏర్పాటు చేసుకొని శ్రీశైలం శివయాత్రకు శివ స్వాములు ప్రయాణమయ్యారు . ఈ పాదయాత్ర లో నారాయణపేట పట్టణం పళ్ళ వీధి చెందిన శివ స్వాములతో పాటు నారాయణపేట మండలం సింగారం శివాలయం నుండి నక్క వెంకటప్ప, లింగప్ప స్వాములు మరియు ఇంకొంతమంది శివ స్వాములు ఎక్కడ ఇరుముడిని ధరించి కాడెద్దులతో పాదయాత్రకు శుక్రవారం సాయంత్రం బయలుదేరారు. ఈ సందర్భంగా డప్పులు వాయిస్తూ పాదయాత్రకు స్వాములు పయనమయ్యారు ఈ కార్యక్రమంలో స్థానిక పళ్ళ వీధికి చెందిన శివ స్వాముల కుటుంబ సభ్యులు తరలి వచ్చారు.

## సీఎం కప్ డివిజన్ స్థాయి టోర్నమెంట్లో లో మొదటి బహుమతి సాధించిన పదర జిల్లా పరిషత్ పాఠశాల



**పదర. సూర్య న్యూస్ :** అచ్చంపేట విజన్ కేంద్రంలోని గురుకుల పాఠశాల ఆవరణలో లో నిర్వహించిన సీఎం కప్ డివిజన్ స్థాయి టోర్నమెంట్లో వాలీబాల్ లో పదర జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి సాధించినట్లు పాఠశాల పీఈటి మేడి పూరి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్ స్థాయి టోర్నమెంటులో 8 మండలాలకు సంబంధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు టోర్నమెంట్లో లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. సీఎం కప్ మండల స్థాయిలో గెలుపొంది డివిజన్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు వాలీబాల్ లో డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి సాధించారని. అదేవిధంగా కబ్బడి పోటీలలో డివిజన్ స్థాయిలో రెండవ బహుమతి సాధించారని ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థులు డివిజన స్థాయిలో మొదటి. రెండవ బహుమతి సాధించడంపై పదర మండలాన్ని ముందంజలో నిలబెట్టినందుకుగాను ఎంఈఓ బుచ్చిబాబు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పూల్యానాయక్. అధికారులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐజలో ఘనంగా రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో మాతా రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలను శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమ ప్రస్థానంలో రమాబాయి గారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. రాజ్యాంగ రచన సమయంలో మరియు సామాజిక పోరాటాల్లో అంబేద్కర్ గారు ఎన్ని ఆటుపోట్లు ఎదుర్కొన్నా, ఆమె అండగా నిలిచి ధైర్యాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, అనేక కష్టనష్టాలను ఓర్చి, తన జీవితాన్ని భర్త ఆశయాల కోసం అంకితం చేసిన ఆదర్శమూర్తి రమాబాయి అని వారు స్మరించుకున్నారు. నేటి తరం మహిళలు ఆమె పట్టుదలను, సేవానిరతిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నేత విజయభాస్కర్ రెడ్డి, మాజీ టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, డాక్టర్ రాజు, మీడియా ప్రతినిధి మిట్టదొడ్డి నరసింహులు, బిజెపి నాయకులు మాదన్న, దుర్గా నగర్ అశోక్, బిజెపి 10వ వార్డు అభ్యర్థి పి. రామతులసి పాల్గొన్నారు. అలాగే సిఆర్పి బాబురావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐజ భీమన్న, ఉప్పల దేవన్న, ఉత్తనూరు సంజన్న, పట్టణ ప్రముఖులు సిరిబిల్లి నాగన్న, దన్నాడ సుంకన్న, తిరుపాలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఇమ్యునైజేషన్ కార్యక్రమాలపై ఆకస్మిక తనిఖీలు

**- రికార్డులు, డ్యూ లిస్ట్‌లపై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సురేష్ బాబు**



**నాగర్‌కర్నూలు,రూరల్,సూర్య న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలుపై జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సురేష్ బాబు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజినేపల్లి, తిమ్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు తిమ్మాజిపేట పీహెచ్‌సీ పరిధిలోని గుమ్మకొండ వ్యాక్సిన్ సెషన్ సైట్‌ను సందర్శించారు. తనిఖీల్లో భాగంగా వ్యాక్సిన్ రికార్డులు, డ్యూ లిస్ట్‌లను సవివరంగా పరిశీలించి, రొటీన్ ఇమ్యునైజేషన్ సేవల అమలు తీరు, లబ్ధిదారుల నమోదు విధానం, పెండింగ్ డ్యూ కేసుల గుర్తింపు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, డ్యూ లిస్ట్‌ల ఆధారంగా పిల్లలను గుర్తించి వెంటనే టీకాలు వేయాలని సిబ్బందికి ఆదేశించారు. రికార్డు నిర్వహణలో మరియు ఆన్లైన్ నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలంటే ప్రతి స్థాయిలో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఏపీఓ ఎన్.డి.వి. చారి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వీ.సీ.సి.ఎమ్. దివ్య, బిజినేపల్లి వైద్య అధికారి డా. శివ కుమార్, తిమ్మాజిపేట వైద్య అధికారి డా. ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## అమ్మ రమాబాయి త్యాగాలే నేటి సమాజానికి వెలుగు దీపం

**- ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మహనీయుల ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉంది. త్యాగాల తల్లి అమ్మ రమాబాయి అంబేద్కర్ జయంతిని అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ జీవితాలు, వారు చేసిన త్యాగాలు మరువలేనివని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ అధ్యక్షులు, డా.బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలకు బలమైన పునాది అమ్మ రమాబాయి గారి త్యాగాలేనని తెలిపారు. సమాజం ఈ రోజు సమ సమాజంగా రూపు దిద్దుకోవడానికి వీరి జీవితాలు మార్గదర్శకంగా నిలిచాయని, వారి త్యాగాల మూలంగానే అణగారిన వర్గాలకు విద్య, గౌరవం, హక్కులు లభించాయని పేర్కొన్నారు.అమ్మ రమాబాయి గారు ఎదుర్కొన్న కష్టాలు, పేదరికం, అవమానాలను తట్టుకొని అంబేద్కర్ గారి ఆశయాలకు అండగా నిలిచారని తెలిపారు. మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని ఆయన స్పష్టం చేశారు.డా.బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం, మానవ గౌరవం అనే సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సామాజిక వివక్ష నిర్మూలనకు అంబేద్కర్ ఆలోచనలే ఆయుధమని, అవే నేటి తరానికి దిక్సూచిగా మారాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దీవ్రా, ధ్రూవా, ధ్రూవా నాయకులు విజయ్ కుమార్, రాములు, చంద్రయ్య, కృష్ణయ్య, ఈశ్వర్, సుబ్బయ్య, మూర్తి సార్, బాలరాజు శ్రీనివాసులు, నరేష్, పరమేష్, గంగాధర్ తదితరులు పాల్గొని అమ్మ రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలపై మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం లో అంబేద్కర్ భావజాల నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దిలేటి, శివ, పరమేష్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సివికే అచ్చంపేట కప్ ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**అచ్చంపేట సూర్యన్యూస్:** సివికే అచ్చంపేట కప్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే సివికే అచ్చంపేట కప్ ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంటును పట్టణంలోని రోజు అచ్చంపేట రాజీవ్- ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నల్లమల్ల ప్రాంతంలో ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ను జరుపుకోవడం చాలా మంచి అవకాశం అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి క్రీడల పోటీల్లో పాల్గొంటున్నారని, ఎన్టీఆర్ స్టేడియం ను అన్ని రకాలుగా అంగులతో వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో స్టేడియం నిర్మాణం నిర్మించడం జరుగుతుందని, క్రీడాకారులు ప్రేక్షకులు అందరూ ఈ యొక్క క్రీడలపాటిలో పాల్గొని విజయవంతం చేయాలని, కోరారు. టోర్నమెంట్ నిర్వాహకులు కటకం రఘురాం, కపిలవాయి చంద్రమోహన్, సాదిక్, ప్రదీప్ పటేల్,వంశీ, రమేష్, మేరజ్, తదితరు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, రాంబాబు, రేనయ్య , రవీందర్, కొండూరు శేఖర్, సీనియర్ క్రీడాకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్ల మలుపులు వాహనదారులు రాకపోకలకు తిప్పలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండలంలో వివిధ రోడ్ల మలుపులు వాహనదారులు రాకపోకలకు ప్రమాద కరంగా మారాయి, మలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు లేక ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రమాద సంఘటనలు పట్టించుకునే నాథుడే లేకుండా పోతున్నారు, ప్రజలు అధికారులకు ఎన్ని వినతులు చేస్తున్నా వారికి అవి ఏమాత్రం చెవికి ఎక్కడం లేదని విమర్శిస్తున్నారు, రాంరెడ్డిపల్లి, తెలకపల్లి లోని కల్వకుర్తి మలుపు వద్ద, అదే విధంగా కమ్మారెడ్డి పల్లి మలుపులు వద్ద, మల్కాపూర్ నుండి రామగిరి మధ్య తెలకపల్లి వరకు, అదే విధంగా గౌరెడ్డిపల్లి నుండి వట్టిపల్లి రూట్ లో ఆర్ అండ్ బీ రోడ్ల వెంట మూల మలుపుల దగ్గర ఎలాంటి సూచిక బోర్డులు లేక పోవడం పట్ల కారణంగా తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి, అదే విధంగా వివిధ గ్రామాలకు గల పంచాయతీ రోడ్ల మలుపులు కూడా ఎలాంటి సూచికలు లేక పోవడం తో వాహన ప్రమాదాలకు నెలవుగా మారాయి, ఇప్పటికైనా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి అన్ని గ్రామాల్లో రోడ్ల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించడం జరిగింది. అలాగే వంట రూములు పరిశీలించి మరియు వండే విధానాన్ని పరిశీలించి అన్నము మరియు పప్పును సాంబరు ను చూడడం జరిగింది. అలాగే వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని, మరియు వంట రూము శుభ్రంగా సుచి శుభ్రతతో ఉంచుకోవాలని నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని వంట కార్మికులకు సూచించడం జరిగింది. . వండిన పదార్థాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, మండల తాసిల్దార్ నరేందర్, మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్ పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పి నర్సిములు పాల్గొనడం జరిగింది.

## తెలకపల్లి లోశివ స్వాముల ఇరుముడి



**తెలకపల్లి సూర్య న్యూస్:** మండలకేం ద్రంలోని శివాల యంలో శనివారం శివస్వాములు ఇరు ముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు, మండల దీక్ష చేపట్టిన శివ భక్తులు శివాలయంలో అభిషేకాలు అర్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శివ స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం శివ స్వాములు ఇరుముడి ధరించి పట్టణ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు, తర్వాత స్వాములు ప్రత్యేక వాహనంలో ప్రయాణమై శ్రీశైల క్షేత్రం తరలి వెళ్లారు, గురు స్వాములు వెంకట్ రెడ్డి, వాటర్ లక్ష్మణ్, శంకరా చారి, యాదయ్య చారి, స్వాములు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరం లాంటివని, లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి అన్నారు.శనివారం మరికల్ పట్టణ కేంద్రంలో పదోవ వార్డులో లబ్ధిదారులకు పెంట మీది రాజేశ్వరి లబ్ధిదారుల ఇందిరమ్మ భూమి పూజ చేశారును.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోప చెన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు న్యాయం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోప చెన్నయ్య.,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లగొండి వీరన్న. పట్టణ అధ్యక్షుడు కంచరి హరీష్ కుమార్. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలను రాణించాలి. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు






**గోపాలపేట సూర్య :** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని గాయత్రి ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సూచించారు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ శివారులోని గాయత్రి టిటిసి కాలేజీలో శనివారం ఆహార ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు కళాశాల విద్యార్థి నిలు వివిధ రకాల వంటకాలను తయారుచేసి ఆహార ఉత్సవంలో ఉంచారు ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ వల్లి పాల్గొని ప్రదర్శనను తిలకించారు విద్యార్థి నిలు తయారుచేసిన వంటకాలను రుచి చూసి అభినందించారు వంటకాల తయారీలో ఉపయోగించిన పోషకాల గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి

### బునాదిపురం సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రం.నుండి బునియాదిపూర్,సుగూర్, వరకు బస్సు సమయ వేళలు మార్పు చేసి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు పాఠశాల సమయానికి అనుకూలంగా బస్సు రావడం లేదని గమనించి ఇట్టి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఉదయం 8:00 గంటలకు, మధ్యాహ్నం ఒక ట్రిప్పు. సాయంకాలం. 4.30 గంటలకు బస్సు నడపాలని బునాదిపురం సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు .మరియు పెబ్బేరు లో బునియాదిపూర్ క్రాస్ రోడ్ దగ్గర బస్సు స్టాప్ బోర్డు ఏర్పాటు, చేయాలని తెలిపారు ఇట్టి విషయంపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించడం జరిగినది. మేనేజర్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సత్యం ఎండి మహబూబ్. రామన్ గౌడ్.రవి. తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత






**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరత నెలకొంది, గత నెల 31న తాసిల్దార్ జాకిర్ అలీ ఉద్యోగ విరమణ చేశారు, నాటి నుంచి ఆయన స్థానంలో తహసిల్దార్ నియామకం జరగలేదు, అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ అటెండర్ల కొరత నెలకొంది, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, కులం ఆదాయం ధ్రువపత్రాల మంజూరు ఆగిపోయాయి, కార్యాలయంలో కొన్ని రోజులుగా స్తంభన ఏర్పడింది, గ్రామాల నుంచి నిత్యం వివిధ పనుల కోసం రెవెన్యూ కార్యాలయం వస్తున్న ప్రజలు ఏ ఒక్క పని కాకపోవడంతో గంటల తరబడి వేచి ఉండి చేసేది లేక తిరుగు ప్రయాణం అవుతున్నారు, కార్యాలయం పనితీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తెలకపల్లి రెవెన్యూ కార్యాలయం పనితీరు వెంటనే చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం కప్ క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

### జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్ సూర్య మోహన్ రెడ్డి

### గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య



**మరికల్ సూర్యన్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో వివిధ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొని వారి నైపుణ్యాన్ని విద్యార్థుల దశ నుంచి రాణించి జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో గ్రామ కార్యదర్శి శ్యాంసుందర్. గ్రామ సర్పంచ్ గోప చెన్నయ్య. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పిఈటి ఉపాధ్యాయులు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెలగొండి వీరన్న.పట్టణ అధ్యక్షుడు కంచరి హరీష్ కుమార్. క్రీడాకాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష స్వాములకు మడితో అన్నప్రసాదం

### - శ్రీ లలిత సహస్రనామ సేవా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం



**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్య న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో శ్రీ లలిత సహస్రనామ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ట్రస్ట్ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఓం నగర్ కాలనీ బోర్డు సమీపంలో శివదీక్ష స్వాములకు, కాలినడకన వెళుతున్న శివభక్తులకు ప్రతిరోజూ మడితో కూడిన అన్నప్రసాదాన్ని మధ్యాహ్న సమయంలో అందించడంతో పాటు, రాత్రి సమయంలో అల్పాహారం, పండ్ల పంపిణీ చేపడుతున్నట్లు ట్రస్ట్ అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మి తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు శివదీక్ష స్వాములకు పండ్ల పంపిణీ, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు, అన్నప్రసాదం, అల్పాహార వసతులు ట్రస్ట్ ద్వారా మహిళాభక్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. శివభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించడమే ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళాభక్తులు, కాలనీవాసులు, శివదీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివరాలకు 9247425889 నంబర్‌లో సంప్రదించాలని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- 37వ డివిజన్‌లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి
- ఇంటింట ప్రచారంలో అభ్యర్థి నేహశ్రీ





**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో మొట్టమొదటి సారి ఎన్నికల బరిలోకి దిగిన తనకు కార్పోరేటర్‌గా గెలిపించాలని, కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని 37వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి యువ న్యాయవాది నేహశ్రీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మా నాన్న యన్‌పి వెంకటేష్ విశేష సేవలు అందించారు అని తెలిపారు. అదేవిధంగా పట్టణ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఒక న్యాయవాదిగా పేద ప్రజలకు ఎంతో సేవలందించారు. ఇప్పుడు 37వ డివిజన్‌లో బిసి మహిళకు అవకాశం రావడంతో తాను పోటీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బలమైన క్యాడర్ ఉండడంతో తన గెలుపు అవకాశాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను ఆశీర్వదించి తనను కార్పోరేటర్‌గా గెలిపించినట్లు అయితే ఈ డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రత్యేకత చాటుకుంటానని తెలిపారు. శనివారం ఆమె వార్డు పరిధిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.

## సీఎం కప్ సెకండ్ ఎడిషన మక్తల్ అసెంబ్లీ నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు

**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చే తలంపుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ సెకండ్ ఎడిషన్ 2025-2026 మక్తల్ అసెంబ్లీ కాన్స్టెన్సీ లెవెల్ ఈ నెల 09 న సోమవారం ఖోఖో, కబడ్డీ,వాలీబాల్, మొదలగుజట్టుఆటలు నిర్వహించబ డును, కావున మక్తల్, మక్తల్ అర్బన్, ఉట్కూర్, మాగనూర్, కృష్ణ, నర్వ, అమ రచింత, ఆత్మకూర్ , ఆత్మకూర్ అర్బన్ స్థాయిలో సెలెక్ట్ కాబడిన క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు సీఎం కప్ రిజిస్ట్రేషన్ పత్రంతో ఈ నెల 9 న శనివారం ఉదయం 9 గంటల వరకు జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణం పాతర్ చెడ్,నర్వ మండలం దగ్గరికి చేరుకోగలరని టోర్నమెంట్ కన్వీనర్. రాంరెడ్డి ఎంఈఓ నర్వ క్రీడల ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి పీడీకు తెలియజేశారు.

# మద్దూరు మున్సిపాల్టీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తాము

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 16 వార్డు సభ్యులను గెలిపించండి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూళ్ళ నర్సింలు



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 16 వార్డు సభ్యులను ఆదరించి గెలిపించండి సూర్య న్యూస్‌తో నర్సింలు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గానికి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడు కాబట్టి కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఎనుముల తిరుపతి రెడ్డి అన్న బాధ్యతలు నిర్వహిస్తున్నారు కాబట్టి మద్దూరు మున్సిపాలిటీలో ఒకటి నుండి 16 వరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వందల కోట్ల నిధులు తెచ్చి మద్దూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఆయన అన్నారు ఇప్పటికే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి కేవలం రెండున్నర సంవత్సరాల లోపే గత 70 ఏళ్ల నుంచి జరగని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపించాము అన్నారు మద్దూరు మున్సిపాలిటీ లో ఇప్పటికే రోడ్లు గాని డ్రైనేజీలు గాని డిగ్రీ కాలేజ్ గాని గురుకుల పాఠశాల, అంగని వాడి భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు, ఇప్పటికే మద్దూరు లో ఎటు చూసినా రోడ్ల పనులు సంపూర్ణంగా జరుగుతున్నాయి అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

- డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి తో కలిసి డి.ఎస్.పి సందర్శించారు. మున్సిపాలిటీలోని 44 పోలింగ్ కేంద్రాలలో 20 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. అదేవిధంగా 24 పోలింగ్ కేంద్రాలను నార్మల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని డి.ఎస్.పి సూచించారు. ఎన్నికలు సజావుగా జరగాలని, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు అధికారులకు సహకరించాలని డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కౌంటింగ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలలో ఈ నెల 13న నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ సహాయకులు తదితర సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ పత్రాల ఓట్ల లెక్కింపు విధానం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్ శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వార్డు వారీగా ఓట్ల లెక్కింపు పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డు వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్ల వద్ద పోటీ చేస్తున్న అభ్యర్థుల పార్టీల గుర్తుల ప్రకారం బాక్సులను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి 25 ఓట్ల లెక్కింపుతో ఒక కట్టగా తయారు చేసి, చెల్లిన ఓట్లను మాత్రమే పోలైన ఓట్లను సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిబంధనల మేరకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు.

# 33వ వార్డును అన్ని విధాల తీర్చిదిద్దుతా

- బిఆర్‌యస్ అభ్యర్థి జ్యోతి శివరాజ్





**మహబూబ్‌నగర్, సూర్య బ్యూరో :** మహబూబ్‌నగర్ పట్టణంలోని 33వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని ఆ వార్డు బిఆర్‌యస్ అభ్యర్థి జ్యోతి శివరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె వీరన్నపేట వార్డులో విస్తృతంగా పర్యటించి ఇంటింటికి వెళ్ళి ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న తాను అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని 33వ డివిజన్ బిఆర్‌యస్ అభ్యర్థి జ్యోతి శివరాజ్ అన్నారు. తాను గెలిస్తే వార్డుని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణ బిఆర్‌యస్ అధ్యక్షుడిగా, కో-అప్షన్ సభ్యుడిగా పనిచేసిన తన భర్త మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో వార్డులో అత్యధిక సంఖ్యలో 660 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయించడంతో పాటు, 750 పించన్లు మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజల అభివృద్ధి తన ధ్యేయం అన్నారు. అదేవిధంగా పురాతన పెద్ద శివాలయానికి సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జ్యోతి హామీ ఇచ్చారు. ముఖ్యంగా చక్కనిరాయి ప్రాంతంలో ప్రత్యేకంగా డబుల్‌బెడ్రూం ఇళ్ళ కాలని బిఆర్‌యస్ హయాంలో ఏర్పాటు చేశారు అని గుర్తుచేస్తూ ఆ కాలనిలో దాదాపు 95 శాతం మంది పేద ప్రజలే నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈసారి మళ్ళీ కార్పోరేటర్‌గా గెలిస్తే పెండింగ్ సమస్యలను అన్నింటిని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తన వార్డు పరిధిలో బైపాస్ రావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757